

# పెదవారి-

"హాం కష్మీర్ సే ఆయే హై..." కోకిలలా పలికిందామె. హృదయంపై పూలజల్లు కురిసినట్లయింది. కారు మేఘాలలో తళుకుమన్న విద్యుత్ కాంతిలా నవ్విందామె. సొట్టలుపడ్డ ఆమె బుగ్గల ప్రక్క యింద్రధనుస్సు వెల్లివిరిసింది. ధవళమైన మల్లె మొగ్గలు విచ్చుకున్నాయి.

కాశ్మీరువాళ్ళు యెంత అందంగా ఉంటారు!

"థోడా పానీ పిలావోనా!..." ఉలిక్కిపడి, కళ్ళు విదలించుకొని, కండ్లు తెరచుకొని గ్లాసుతో నీళ్ళందించాడు. శంఖం లాంటి ఆమె గొంతులో నీళ్ళగుటకలు అల్లా కదులుతూ, జారిపోతున్నాయి.

"ఈ పిల్ల ఏమవుతాడు?"...

"తమ్ముడు..." అంది. ఎక్కడనుండి వచ్చారో, ఎందుకొచ్చారో, ఎవరెవరొచ్చారో, రాక కారణమేమో, ఎక్కడున్నారో, కథా కమామిషు అంతా కనుక్కున్నాడు.

"ఎంత కమ్మగా మాట్లాడుతుందామె"— అనుకున్నాడు.

"ఇహ మేం పోవాలి..." లేచింది. అతగాడికేదో విఘాతం ఏర్పడ్డట్లు అయింది. సంబాళించుకొని:—

"వంద రూపాయల కాగితం మార్చాలి. సాయంకాలం రాగలవా?..." వంకరగా అన్నాడు.

"అచ్ఛా!..." అందామె. పోబోతోంది.

"కాఫీ తెప్పించేదా?..."

"హాం తయ్యార్. మగర్ చాయ్" అని కూర్చుంది.

పర్సులోంచి ఉన్న అర్ధ తీసి తమ్ముడు కుర్రాణ్ణి పంపాడు.

ఆ తమ్ముడు కుర్రాడు వెళ్ళాడు. ఎండలో తారురోడ్డుమీద వెళుతున్నాడు. కాస్త లాక్కుంటూ చాయమీద దృష్టితో వెళుతున్నాడు. వెళ్ళి రెండు టీలకు, ఒక కాఫీకి ఆర్డరిచ్చాడు. ఇచ్చి కుర్చీలో కూలబడి సేదతీర్చుకుంటున్నాడు గ్లాసెడునీళ్లు గడగడా త్రాగేశాడు. గడియారం కేసి చూస్తున్నాడు. అది టకటక నడచిపోతోంది ఇంతలో పట్లయి కుర్రాడు వచ్చాడు. ఇవపసున్నంలో మూడుపెట్టుకొని మూతలు వేసుకొని బయలుదేరాడు.

తమ్ముడు కుర్రాడు, ఫ్లాన్ పట్లయి కుర్రాడు నడిచారు

అతడూ, ఆమె అదోలా చూసుకున్నట్లనిపించింది. త్రాగే కాఫీ తియ్యగా లేదతనికి. చప్పగా— కాదు— చేదుగా కూడా ఉంది.

వెళ్ళిపోయిందామె

అతడు అలానే నిలబడి చూస్తున్నాడు.

సత్యంవళ్ళు గగుర్పొడిచింది.

తండ్రి వ్రాసిన ఉత్తరం విప్పాడు.

"యౌవ్వనంలో ఉన్న నిన్ను కొడుకుగా గాక మిత్రునిగా సలహాలడుగుతున్నాను..." అన్నాడు మధ్యలో ఆ బడిపంతులు.

"మీ అమ్మకు జబ్బు మళ్ళీ వచ్చింది. ఇన్ని శాస్త్రపరిశోధనలు జరుగుతున్నాయి గాని, మానవాభ్యుదయానికిగాక, మారణహోమానికే దారితీస్తున్నాయి. ఉబ్బసానికి సరైన మందిదివరకూ కనిపెట్టలేకపోయారు. అలానే క్షయ, వ్రణం మొదలైనవి శీఘ్ర వినాశం చేస్తూనే ఉన్నాయి. కాని మనవాళ్ళు యీ గోళాన్ని వదలి, పరగోళాలను పరికిస్తున్నారు.

"ఆమె నిను పెండ్లి చేయాలంటుంది—" ఆగిపోయాడు సత్యం.

"ఆమె నీకు చాలా సంబంధాలు చూస్తోంది. పెద్దవాడివేమో, నీమీద పిచ్చి



ప్రేమ దానికి. ఇప్పుడున్నవాళ్ళు చాలకన్నట్లు యింకోపిల్ల రావాలంటుందామె. సంతానంవల్ల, జబ్బువల్ల మనిషి క్షీణించిపోయింది. ముసలిదానిలా అయింది అదే కోర్కె లామెలో.

“ఆమె ఉద్దేశ్యం మంచిదే. కాని చదువు అయి, ఓదారిన పడ్డాక వివాహం ఉత్తమమని నా ఉద్దేశ్యం—అనుభవంకూడాను. అయితే నాకు యిష్టంలేదనుకోకు సుమా! శుభకార్యం కావద్దని, కోడలు రావద్దని బహుశా ఏ తండ్రీ కోరుకోడు. కాని నీ యిష్టం కావాలి నిర్ణయంగా వ్రాయి. ఇది నీజీవనసమస్య.

చంటిపిల్లకు లివరంటాడు డాక్టరు.

వేణుకు పథ్యం పెట్టాము. సుబ్రాడు చిక్కిపోయాడు.

శారద, సరోజిని రాధ కులాసాగ ఉన్నారు.

రంగడు సుబ్బారావు. రాజా బాగున్నారు. చదువుకుంటున్నారు.

మీ అక్క పురిటికివస్తుందట. దానికిది నాలుగోకాన్పు.

మీ అమ్మ మొన్ననే నీళ్ళుపోసుకుంది. పైగా ఉబ్బసం.



డబ్బు అందలేదు. అందువల్ల ఆలస్యమయింది. ఇవ్వాళే మరొకరిదగ్గర చేబదులు తీసుకొని యాభై పంపుతున్నాను.

నీ క్షేమం వ్రాయి. బాగా చదవాలి. ఫస్టులో రావాలి. అదే నా ధైర్యం

శారద పెద్దది రెండేళ్ళ పైచిల్లరయింది. ఏమైనా దానివివాహం యీ యేడు చేయాలని విశ్వప్రయత్నం చేస్తూ ఉన్నాను. నాకేమీ తోచటంలేదు. ఈ ఏడైపోతే, నువ్వేదన్నా ఉద్యోగంలో చేరితే, చన్నీళ్ళకు వేన్నీళ్ళవుతాయని నా ధైర్యం.

శెలవలో నువువచ్చిన తరువాత మిగతావి మాట్లాడుకుందాం. ఏమైనాయిద్దరాడపిల్లలు పెద్దవాళ్ళయి, పెండ్లికాకుండా యింటిమీద ఉండిపోయారు. ఈ రెండూ ఒక్కసారి లాగిస్తే బాగుంటుందేమోనని ఆలోచిస్తున్నాను కాని—

చిరాయువులు—వెంకటాద్రి”.

ఉత్తరం మడిచి సత్యం పిచ్చిగా ఆలోచించాడు. “అమ్మకు నిజంగా పిచ్చి ప్రేమ.” ప్రతిధ్వనిస్తోం దతని హృదయంలో.

గుండె ఝల్లుమన్నది. తమ్ముడుసుబ్రాడు, కాశ్మీరీ రాణీ వచ్చేస్తున్నారు. పొద్దున వందరూపాయిల కాగితముందని కాపేశాడు.

మరిప్పుడేం చేయటం! గబగబ బట్టలు వేసుకున్నాడు. వాళ్ళు అరుగెక్కుతూ ఉంటే, ఇతను దిగేట్టు తయారయాడు.

“హాం ఆయే హై…”

“కశ్మీరీ సే!…” అంటానవ్వుతున్నారు.

“హాం చాయ్ పీనా” అంది.

చచ్చాంరా దేముడా! ఉన్న అరకొడదంతో జేబు బహు తేలిగ్గా ఉంది. “నేను కాస్తతొందరగా వెళ్ళాలి” అని దిగుతూ, వెనక్కు తిరిగి ‘అప్పుడు నేను త్రాగించాను. ఇప్పుడు నువ్వు…”

“నేను.” ఫకఫక నవ్వింది.

“మరి…” ఏదో అనబోయింది.

టక్కున అందుకొని సత్యం అన్నాడు. “సాయంకాల మన్నాగా! ఇప్పుడే బయలుదేరుతున్నావారు!…”

“అచ్ఛా!”అంటూ వెళుతూ, దార్లో వెనక్కు చూచింది.

వాణ్ణి తీసుకుని రాకన్నట్లు తమ్ముడు సుబ్రాణ్ణి చూపి చేత్తో సంజ్ఞ చేశాడు.

ఒక్కసారి నోరువిప్పి, కండ్లు తెరిచి “ఆఁ” అంటూ గుక్కెడు గాలి పీల్చుకుందామె.

కళ్లు సుళ్లు తిరిగాయి కూరుడికి.

* * *



# రీటా

మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....అంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును





# రీటా

అందమైన కేశములను పెంచును.

రీటా కంపెనీ, మద్రాసు. R.1-76






సర్వీసులో శ్రేష్ఠమైనదిగ నిరూపింప బడినది

సిల్వర్

## ఎక్సైడ్

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టరన్) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు స్టేట్స్‌కు ప్రధాన ఏజెంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా
ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు-2.
బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.


# పెదదారి

నెత్తిన ఉడ వేసుకొని, చెప్పింది గెటిట్లు తిరిగాడు. కాష్మీరీ పాపం వచ్చిఉంటుంది. కొత్తలైతే కొత్తాడు గాని, డబ్బు నీ లేదు చేతిలో. అడిగి మిత్రుణ్ణి అడక్కుండా అడిగాడు. ఎన్నడూ అడగనివాళ్ళను, అడక్కూడనివాళ్ళని, కొత్త ముఖపరిచయం మాత్రం పొరబాటున అయినవాళ్లను - అందర్నీ అడిగాడు. లాభం లేకపోయింది. ఆ పంపే తండ్రి ఒక్కరోజు ముందు పంపితే నేం!

చటుక్కున ఆలోచన వచ్చింది. గబుక్కున పరుగెత్తాడు.

"సార్!..." గుమ్మంలో నిలబడి పిలిచాడు.

"లోనికిరాండి...సుబ్బా!...ఏం సత్యం!" అన్నారు అధ్యాపకులు.

ఉత్తరం చూపి; అందు ముఖ్యవిషయం చదివి; "హోటలువాడు చాలా నీచంగా మాట్లాడాడు సార్! రేపు రాగానే మీకిచ్చేస్తాను. ఎంతో పట్టు సార్! మా నాన్న చిన్న బడిపంతులు. చేతిలో లేక కొంచెం ఆలస్యం చేసారు సార్! అన్నం పెట్టడు. చాలా కష్టపడి, అడుగుతున్నాను..."

ఆ సారు క్షణమాలోచించి పదిరూపాయలిచ్చారు.

తన నటనకు, తనమాటకారితనానికి, అతడు వల్లో పడ్డందుకు, కాష్మీరీ జ్ఞాపకం రాగా, డబ్బుతో జేబు బరువై, దిగులు కరువై నగలు పెరిగి, కళ్లు కరిగి, అడుగు లరఘర్లాంగులో వేస్తూ కొడిపడాడు.

కాష్మీరీ తమ్ముడి సత్రాడితో అరుగు దిగబోతూ ఉంటే తనిక్కాడు. మూడు చాయలకు అర్ధరించి సత్రసుంకను పంపించాడు.

తను, తన సంసారం, స్థితి. చదువు, భీవరికం— అన్నీ, ఏం గుర్తు లేవు. రావు కూడాను.

"మీనాకుమారి, కాదు వహీద్—కాదు-సావిత్రి ఏదో స్టారులాంటి దివ్య సుందర విగ్రహం. అలా ఎదురుగా ఉంది.

మాటలు పెగలని మూగవేదన.

విద్యుత్తు వంటిమీద విరుచుకుంటోంది.

* * *

ఫిబ్రవరి నెల మధ్యభాగం. ఎండాకాలం ముందిస్తోంది. ధగధగ మెరుస్తూ, తారు రోడ్డుమీద ఉరకలు వేస్తోంది ఎండ. పత్రపాఠకులు ఆ ఎండలో నే ఎరుగుతున్నారు. ఎండా, వానా, చలి ఇలాంటి వాటి లెక్క లేదు. చీకూ చింతా లేని ప్రాయం. ప్రొద్దున్నే చద్దన్నం తింటుంటారు. దండిగా దంచేసి మెండిగా ఎగిరేస్తారు. మళ్ళీ అలసే పర్యంతం ఇల్లూ వాకిలి పట్టరు.

ప్రొద్దుటి బడులు. మధ్యాహ్నం భోంచేసి నిద్రకుపక్రమించారు పంతులుగారు. ఎట్లా పడుతుందో నిద్ర మూసానన్నట్లు చంటేది కేరి కేరి మంటూంది. దానికి లేవరు. అది యీ జన్మలో వశం కాదు. చేతుల్లో ఆగదు పిల్ల.

శారదను ఎలా పెండ్లి చేయటమా అని ఆలోచిస్తున్నాడు. సరోజినికూడా పెద్దది వచ్చింది, వీళ్ళకు సంబంధాలు ఎలా తేవటం? ఈ ఆడపిల్లలు యిట్టే ఎదిగి అట్టే తయారయి కూర్చుంటున్నారు. పోనీ చదివిద్దామన్నా మొగవాణ్ణే చదివించలేని తను, ఆడపిల్లల్ని చదివిస్తాడు! డబ్బో! డబ్బంటే గుర్తొచ్చిందతనికి. మన కత్యవసరమై, మనదగ్గర డబ్బు లేనపుడు, ఉన్నవాడి దగ్గర కక్కుర్తిపడి అడిగేతీరు, దాన్ని సంపాదించటానికి అరిగే కాళ్లు (చెప్పులుండవుగా!), పడే బాధ, ఎవరైనా దయతలుస్తే (వాళ్లు వటిగా దానం యిచ్చినట్టే కలిగే సంతోషం) తెల్లవారి నుండే వారు తమ బాకీలు పుచ్చేస్తూ ఉంటే పెట్టే అసుదపుముఖం, చచ్చిఅయినా తీర్చాలి—అని కలిగే ఉక్రోషం, తీర్చలేక పడే అవమానం,— ఇత్యాది తిరుగుతున్నాయతని బుర్రలో. సత్యానికి మొన్న తర్యాభై పంపటానికి తల కొరిసింది. ఏమైతే నేం, యీ సారి వాడు ఫస్టులో ప్యాసవుతాడు. మరి వాడు సెకండులో ప్యాసవటం యింతవరకు లేదు. వాడి చదువుకు స్వస్తి చెప్పబోయేసరికి ఆరంతా లబోదిబోమంది. మొత్తంమీద తలా కొంత సహాయంచేసినా, తను చిన్న ప్రయివేట్లకు కుదురుకోవలసి వచ్చింది, ఆ కాస్తా ప్యాసవుతే కళ్ళ కద్దుకొని ఉద్యోగం ఎవరుపడితే వాళ్ళిస్తారు. ఎందుకివ్వరు? వాణ్ణి చూస్తేనే యివ్వాలనపిస్తుంది. చక్కని కుర్రాడు. ఆరోగ్యంగా ఉంటాడు. పిల్లల్ని కంటంలోనే లేదు, పెంచటంలో ఉంది. ముసి ముసిగా నవ్వుకుని. పులకింపుకొనగా, పొర్లాడు.

కేరి మంది పిల్ల యిల్లెగిరేటట్లు.

"టెలిగ్రాం సార్!..."

ఇంతవరకు అలాంటిశబ్దం వినలేదతను. ఆ తీరాశే రావు, టెలిగ్రాము తెచ్చేదెవరు? లాగి భూమిమీదకొట్టి, ఆఘ మేఘాలమీద తేలియాడుతున్న వాడిని నేలకు విసిరికొట్టి నట్లయింది.

చేతులు వణకుతూండగా విప్పి చదువుకున్నాడు. అంతే! నోట మాటలేదు. నిర్విణ్ణుడయిపోయాడు.

"ఏమండోయ్! ఏం శాబ్దో అర్థం కావటంలేదు. పిల్ల చేతుల్లో ఆగటం లేదండి..." భార్య. క్షణకాలమయిన తరువాత తెలుసుకుందామె—భర్త తన మాటలు వినటంలేదని 'ఏమండీ?...' మళ్ళీ పిలిచింది. తట్టి, గట్టిగా పిలిచింది.

"ఆఁ..." ఈ లోకంలో పడ్డాడు.

"అలా ఉన్నారేమండి!..."

'ఏమిటకి?...' అన్నాడయోమయం.

"ఆ టెలిగ్రాం ఏమిటండి?"

"............"

"చెప్పరేమండి?..." ఆదుర్దా హెచ్చిందామెలో.

'మన సత్యం!...'

"ఏమయినా అయిందా?..." ఇచ్చి మటలూ పోసాయామెకు. క్షణము పులుకుంపలు బ్రద్దలౌతాయి కండ్లలో—

"తెలియటం లేదు."

"ఏం తెలియటం లేదండి?..." కంగారు పడ్డది,

"కనపట్టం లేదట."

గోల్లుమందామె, "కాశీ కలహం చూచి ఎవరైనా యివ్వలేదుకదా!..." ఏడుస్తూనే అందామె

"కాదు."

'నా కొడుక్కు ఏం అపాయం రాకూడదు ప్రభూ!...'

నలువైపులనుండి నీరత్త వ్యాపించా యింట్లో.

మంచిపిల్లవాడి సాంలాంటి కొడుకు. చదువుతప్ప మనోధ్యాస లేనివాడు. ఒక్క చెడుగుణం అతన్ని తొంగిచూడలేదింకా. రాత్రి కొంటలప్పా డేం చేస్తుంటావని ఎవరివడిగినా. లాంతరుదగ్గర కూర్చుని, బుద్ధిగా చదువుకుంటూవుంటాడు అంటారు. దీకటనో కవరత్తుచేస్తూంటాడు - అంటారు. ఇంకా ఇలాంటివి అంటారు. అంతా అలా కాంటూ రా నిత్యంత

* * *

భూమిబ్రద్దలయ్యేట్లు ఎండ కాస్తోంది. వేడికి తల మాడిపోతోంది. కాళ్లు కాలిపోతున్నాయి.

తిరగవలసిన చోట్లన్నీ తిరిగాడు వెంకటాద్రి. కలవవలసిన వాళ్ళందర్నీ కలశాడు. అందర్నీ అడిగాడు.

గదిలో సామాను ఉంది. పక్క బట్టలు, కట్టుగుడ్డలు అన్నీ ఉన్నాయి. పారిపోయే వాడు యివి తీసుకొనిపోడా? పారిపోడు! పారిపోవలసిన అవసరం వాడికేముంది,

కాదు. ఎవరో ఏదో చేశారు వాణ్ణి. ఆ మాట తలచుకుంటె అతనికి దుఃఖం ఆగటం లేదు. అంతకన్నా వేరే జరగటానికి ఆస్కారం లేదు. "అయ్యో! సత్యం నాయనా!" గట్టిగా గదిలో ఏడిచాడు.

ఇంటికి ఎలా పోతాడు? తల్లి కేం చెబుతాడు?

ఋణం తీరిపోయింది. ఆ తిరియాం పోట్లో కుక్కుకొని రోదించాడు. తన్నలండి పైసపైస దాచి చదివించాడు. బుద్ధిమంతుడు. బలవంతుడు పోయాడు. తన వాడు తనకు కాకుండా పోయాడు. "సత్యం ఎక్కడున్నావురా, నాయనా!"...దుఃఖ మాగటం లేదు.

చేతులారా ఎంతో ముద్దుగా పెంచుకున్న మొక్కలు ఏనుగుపాదాలతో తొక్కేసారు. పీకిలాగివేశారు. గల్లంతుచేశారు. తనకడుపుమీదకొట్టారు. తనగుండెను బలాత్కారంగాలాగి రాయి మీద రువ్వి, చిప్పచేశారు.

"నా కొడుకు నెవరో ఏదో చేశారు... ఏడి వాడు? ఏడీ?"

* * *

అంతా ఒకటే మాట అనుకున్నారు. అనుకొని, అవరాని మాట. "ఎక్కడో దని పోయి ఉంటాడు."


వెంకటాద్రి పేపరు పట్టుకొని "ఎవరో, ఎక్కడో, దిక్కు తెలియక చనిపోతే, శవ పరీక్ష జరిపి కాల్చివారవేసిందట ప్రభుత్వం..." పేపర్లో పడ్డది. ఇంకా ఒక్కరోజు ఉన్నట్లయితే గుర్తుపట్టగలిగి ఉండేవాణ్ణి. నా కొడుకు దిక్కుమాలినచావు చచ్చాడు"

భోరున యిల్లంతా ఏడుస్తాంది. ఎవ్వరికీ అన్నం లేవు, తినాలని కూడా లేదు. అదివి సత్రి పట్లు ఎక్కడివారక్కడే కూలబడిపోతున్నారు. ఇరుగుపొరుగు ఓదారుస్తున్నారు. కర్మపరిపక్వమయింది, ఋణం తీరింది,

ఒక బడిపంతులు క్లాసులో నిద్రపోతున్నాడు. ఈ అదను చూసుకొని పిల్లలంతా గొడవ చేస్తున్నారు. మాష్టరు నిద్రా భంగమయిందని లేచివచ్చి అందరిని వరుసగా బెత్తంతో బాత్తున్నాడు.

అందులో అల్లరిచేయని పిల్లవాడొకడు లేచి నన్నూ కొడ ఎందుకుసార్ కొడుతారు. నేను అల్లరిచేయలేదుగదా అన్నాడు. నీకోసం మళ్ళా లేచివస్తానను కొన్నావురా నిద్ర పాడుచేసుకొని అని సమాధానమిచ్చాడా బడిపంతులు తాపీగా.

వేలూరి వెంకటేశ్వర్లు.



కొత్త... ఆహ్లాదకరమైన... రుచికరమైన...

**వెరైటీ కస్టర్డ్ పౌడర్లు**

బ్రౌన్ అండ్ పాల్సన్ వారివి

ఆరు రుచులు మరియు రంగులు — అన్నీ ఒక్క ప్యాకెట్‌లోనే! నిమిషంలో తయారగును. పుడ్డింగులు, మిఠాయిలతో మీగడవంటి–మెత్తని బ్రౌన్ అండ్ పాల్సన్ వెరైటీ కస్టర్డ్‌ను మీరు వడ్డించవచ్చును. అన్ని విధములైన, తాజావగు డబ్బలలోగల పండ్లు, ఆహ్లాదకరం కూడాను.

**ఉచితంగా** లభించే ఉత్సాహకరమైన కొత్త ఫలహారములపుస్తకము కోసం, ఈ కూపన్ పూరించిపంపండి. ఇది ఇంగ్లీషు, హిందీ, గుజరాతీ, మలయాళం, తమిళం, తెలుగు లేక బెంగాలీ భాషలలో నున్నది (అక్కర్లేని భాషలను కొట్టివేయండి).




తపాలా ఖర్చుల నిమిత్తం 15 న.పై. తపాలా బిళ్లలు ఇందుతో పంపియున్నాను.
శ్రీ./శ్రీమతి./కుమారి ..............................
చిరునామా ..............................
..............................
డిపార్టుమెంట్ A P W 24
కార్న్ ప్రోడక్ట్స్ కో.
(ఇండియా) ప్రైవేట్ లి.,
పోస్టు బాక్సు నం. 994, బొంబాయి–1

ఆరెంజ్ . బనానా
స్ట్రాబెర్రి . లెమన్
రాస్‌బెర్రి . వనిల్లా

కార్న్ ప్రోడక్ట్స్ కో., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశమునకు ఏజెంట్లు: ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్.



**కాంఫరాల్**
బిళ్లలు
అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగాపనిచేయును
అన్నిషాపులలో దొరుకును
కాంఫరాల్ లేబరేటరీ, పాలకొల్లు.



నటీనటులు కావలెను

తెలుగు చిత్రములో నటించుటకు 18–20 సం|| మధ్యనున్న అందమైనవారు కావలెను. పూర్తి వివరములతో ఈ క్రింది అడ్రసుకు ఫోటోలతో వ్రాయవలెను. బాక్సు నెం. 66 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు–1.


# పెదదారి

అమ్మాయ్! లే! ఆ ఇంటివాళ్ళను చూడు! పాపం ఎలా బెదిరిపోతున్నారో!... చలితే వినిపించుకోవాలి. రాత్రుళ్ళు ఏడ్చి ఏం ప్రయోజనం! ఎంత రాసిపెట్టి ఉంటే అంతే జరుగుతుంది.. విషాద వేదాంతం ఉపగళిస్తున్నారు. అర్ధరాత్రి శ్మశానవాటికలా ఆయిల్లు నులుగులతో రోదనాధరితమయింది. జీవుడులేని కట్టెలా తయారయింది. ఎంతో బుద్ధిలయిన తేలపకళ్లలా ఏడ్చి ఏడ్చి వాళ్ళ హృదయాలు బీటలు వారాయి. విషాదం ఒక్కసారి ప్రత్యక్షరించింది, శోక బాష్ప ధారాగతి మైంది.

ఆ శెల వారే లేవగా పిల్ల రాలిపోయింది.

ఆ రెండో నాడు ఉబ్బసపు ఉధృతం వల్ల భార్యకు గర్భస్రావమై చావుబ్రతుకుల్లో పొట్లాట చేస్తుంది.

ఇప్పుడతనికి దుఃఖించరాదు. అప్పులవాళ్ళ నాశ్రయించాలి. ఇచ్చిన వాళ్లు కనిపించి తప్పించుకోవాలి, చావుబ్రతుకులలోని భార్యను బ్రతికించుకోవాలి. ఉద్యోగం కూడా చెయ్యాలి.

పెద్దబిడ్డ బిడ్డతో భర్త వెంటవచ్చింది, పరుడో సుకోటానికి.

* * *

ఇగపై రోజుల తరువాత ఆవ్యాళ పోస్టు ద్వారా ఓ సంచి (శుభవార) ఉత్తరం తెచ్చాడు అది సత్యం నిన ఉత్తరం. అతని దస్తూరి చూడగానే ఆనందం ఆయిల్లు పట్టలేకపోయింది. లేచిపోతున్న ప్రాణాలు తిరిగి వచ్చినట్లయింది. కుంభవృష్టి తర్వాత తిరిగి బురదయ్యే నేలలా ఆనందంతో తడి శాయి హృదయాలు. చచ్చాడూ–అనుకున్న కొడుకు బ్రతికి ఉన్నాడు. ఉత్తరం కూడా వ్రాశాడు

'నాన్నగారికి సత్యం అనేక వందన సహస్రములు.

అనుకోకుండా యిలా వెళ్ళిపోయి రావలసి వచ్చింది. నేను క్షేమంగా ఉన్నాను. మీ పత్రికా ప్రకటన మాచి కలత చెందాను. అనేక కారణాలవల్ల వెంటనే ఉత్తరం వ్రాయలేకపోయాను. త్వరలో నే యింటికి వస్తాను

నేనో కార్యము దరిని సంపాదించాను. వివాహం చేసుకోవటానికి నిర్ణయించుకున్నాను. ఇది మీకు గర్వకారణం కావచ్చు.

మీరు తప్పక ఆశీర్వదిస్తారని దృఢ నమ్మకంతో వ్రాస్తూ ఉన్నాను.

చిత్తగించగలరు.

సత్యం."

అంతే. అతనెక్కడ ఉన్నాడు, ఎక్కడ నుండి వ్రాసింది. అడ్రసు—లాంటి వేమీ లేవు. కవరుమీద మాత్రం బొంబాయి ముద్ర ఉన్నది. అంత సుకోపట్టటానికి వళ్ళినా

అతన్ని కలుసుకోవటం కష్టం. అతనుగా అతనే రావాలసిందే.

అందుకే కొంతకాలంవల్ల తండ్రి యిల్లు మార్చాడు.

ఆ యింటివారి ముగ్గురు పిల్లల్లో పెద్దపిల్ల చాలా గడుసుది. వర్ణించేంత అందకత్తె కాదు—కాని అందంగానే ఉంటుంది. ఇదిగో, ఆ అమ్మాయి పేరే కమల.

ఆ యింటి కథ చెప్పినా! అవసరమైనా గమ్మత్తుగా ఉంటుంది. ఆ యింటి యజమాని పేరు సుందర్రావు. చేసింది చిన్న ఉద్యోగమయినా, గెసిన డిపార్ట్‌మెంటు మంచిది కాబట్టి, ఓ యిల్లు కట్టుకోగలిగాడు. పెద్ద మొత్తమేమీ అంత లేదనుకోండి. పింఛను పుచ్చుకొని యింట్లో ఉన్నాడు. ఇద్దరు బిడ్డల్ని, ఓ కొడుకుని కని, భార్య కాలం చేసింది. మళ్ళీ పెండ్లయితే చేసుకోలేదు గాని, ఓ విధవరాలిని చేరదీశాడు. ఆమెకు ప్రథమ భర్తృత్వంలో లేని పిల్లలలోటు రెండో భర్తృత్వంలో కూడా తీర్చుకోలేకపోయింది. కొన్నాళ్ళ రహస్య వ్యవహారకాలం జరిగిన తర్వాత ఆమె యిప్పుడింట్లోనే పరనివాస మేర్పరచుకుంది. ఆమె యీ యింట్లో తల్లి కాలేకపోయింది. సవతి తల్లీ కాలేకపోయింది. ఆమెంతో అభిమానిస్తారు, ప్రేమిస్తారు. ఆమె కూడా అంతే! గృహంలో ఆమె అధికారమే చెల్లుతుంది. కాని అధికరించదు. పిలిచింటే పడి చస్తుంది. అందువల్ల ఆ ముగ్గురు పిల్లలు ఆమె పిల్లలయ్యారు.

వాకిట్లో ఊస్ప కళ్ళాపి చల్లి ముగ్గులు పెట్టారు. ఆ ముగ్గుమీద ఉదయపు సూర్యుని లేత కిరణాలు మెరుస్తూ ఉండగా, ఆ పొద్దున్న, ఆ ముగ్గుమీద, ఆ యింటి ముంగిట, వాడిన ముఖంతో, పెరిగిన జుట్టుతో మాసిన బట్టలతో, చేతి సంచితో, ప్రత్యక్షమయ్యాడు సత్యం.

"ఎవరు?..." నిలవేసి అడిగింది కమల.

"నేను...నేను..." తికమకపడుతూంటే తమ్ముళ్ళు, చెల్లెళ్ళు బలగం చేసుకుంది.

"ఈ మనా!"—నోరు నొక్కుకుంది కమల

సమేతంగా వచ్చేస్తాడేమోనని అనుమానిస్తున్న తల్లిదండ్రి కొడుకు ఒంటరిగా రావడం చూచి ఆశ్చర్యపడ్డారు.

* * *

ఎంత జంకుతూ, మెల్లిగా యింట్లో అడుగుపెట్టాడో అంత ఏకు మేకై కూర్చున్నాడు. మాట్లాడితే కాశ్మీర్ గురించే తహ తహ లాడిపోతున్నాడు ఆమె తనకోసం తపించిపోతూ ఉంటుందని అంటాడు.

ఇవ్వాళ తల్లికి కొడుక్కి సద్దని. సంఘ, సమాజం, కులం, గోత్రం, మతం, దేశం, యీ హద్దులు—యీ తరానికి కాదన్నాడు. ఇంకా ఏమిటేమిటో గురించి ఉపన్యాసం దంచిపారేస్తున్నాడు.

ఆమె వింటోంది. విన్నకొద్దీ మెదడు కాగులు మెటేంది. తండ్రికి కోపంవచ్చి తన్నటానికి వస్తే తనవెనుక దాక్కు చేశాడు. అలా తండ్రివడగటానికి భయపడి తన్నడిగేవాడు. ఆకలైతే అన్నంకోసం అగ్గలు చేసేవాడు. చదువుకోసం, పిల్లలతో దెబ్బలాడేవాడు. కొత్త మీసాలు రాగా మగాడయ్యాడు. రెండు కాలేజీల బస్తీ కాపురంలో చాలా విజ్ఞానం గడించాడు. విదేశాల గురించేగాని స్వదేశపు మాటే మరచిపోయాడు. ఆమెకి అనుమానం వచ్చింది— అసలు తనకొడుకు సత్యం వీడేనాఅని మునపటిలా కొత్త దులిపింది.

"ఛాల్లే! ఇదా అపుడూ!" — సర్దుకు లేచాడు,

'పిచ్చిలేదు..."—కమల. ఆమె పనిమీద వెళుతూ, తోటిని చివరిమాట అంది. ఆమె ఎవ్వార్నీ లక్ష్యపెట్టే రకం కాదు ఇది తప్పు అని అనుకుందో గండాడి పారేస్తుంది. ఒక్క మూగు పిల్లలాంటిది కోపంవస్తే దెయ్యమే కాదుగా. ఎదిగినపిల్ల తను, ఇలా మగాళ్ళ ముందు నిలబడకూడదు, మాట్లాడరాదు — తప్పు, సిగ్గు — వీటి నేం లక్ష్యపెట్టదు.

"ఎవరది?..."

"మీ అమ్మలాంటి మెత్తటిదాన్ని కాదు. జాగ్రత్త! దేశాలు తిరిగినా మర్యాద తెలుసుకోలేదు." ఆమె వెళ్ళిపోయింది. పోతూ అనుకుంది:— "అవును. ఏమిటీ దబాయింపు తనది. తల్లి నే"

చిరబురలాడుతూ బజారుకు బయలుదేరాడు. అంతా వెలితి చూపుతారేం తనకేసి? ఆశ్చర్యమేమిటి, ఆ అమ్మాయలా తలదించేసుకుంటేం తన్ను చూచి? తనేం రాక్షసుడా, దయ్యమా, భూతమా? తన దృష్టి పాపుదా? అయ్యో!...వాళ్ళు...ఎందుకు గుసగుసలాడుతున్నారు? ఎంత స్నేహితుడు వీడు ఇలా ముఖంమీద వేళాకోళం నవ్వులు పెట్టాడేం? గను, రామూ!

ఎంతవరకు విధిగా అనుకు పెట్టని వాడు, యివ్వాళ ఎందుకు రావాలి......

ఇంటికి రాబోయాడు.

వెంకటాద్రిగారు ఎంటావిడ పిల్లలకు ప్రయివేటు చెబుతున్నారు, చిన్న పిల్లడికి సుమతీశతక పద్యం అంతం చెప్పాలి.

"కొరగాని కొడుకు పుట్టిన...సుమతీ!—"

పూర్తి చేశాడో లేదో పంతులు గారు, కమల అందుకుంది: "చూడండి మేమా! మీ అబ్బాయి వేం చెప్తున్నాడు మీకు పూర్తవుతుంది. అసత్యం దాచేయండి"

"జాగ్రత్తగా మాట్లాడు......" సర్రుమన్నాడు సత్యం.

"సత్యం!..." గద్దించాడు తండ్రి.

"ఓహో! ఇంతేనా!........." విన్నదా అమ్మాయి

కోపంతోను. ఏమీ అనలేక, తండ్రి ఉండటంవల్ల తలవంచుకుని వెళ్ళిపోయాడు.

"వాడితో అలా మాట్లాడకమ్మా!..."

"పోండి, మామా! మంచివాళ్ళతో మంచిగా ఉండాలి, మంచిగా మాట్లాడాలి" కట్టె విరచినట్లంది.

వెళ్ళే సత్యం వినే విన్నాడు

"కంసుడూ గొప్పవాడే! కృష్ణుడూ గొప్పవాడే! ఏదో విధమైన గొప్పతనం ఇద్దరిలోనూ ఉంది. అయితే నేం? ఒకడు తండ్రిని రక్షిస్తే, మరొకడు తండ్రిని శిక్షించాడు. అంతే తేడా!..."

ఈ మాట విన్నాడు సత్యం త్రోక తొక్కిన త్రాచులా లేచాడు. ఆ అమ్మాయి బ్రహ్మరాక్షసిలా కనిపించింది. తండ్రి ముంగొండిపోయింది. ఏం చేయటం? జెర్రి గొడ్డులా జారుకున్నాడు.

ఆ రాత్రి అతనికి నిద్రపట్టలేదు. అందరూ తన్ను చీదపురుగులా చూస్తున్నారు. అంతా. తనొక్క క్షణం ఉండకూడదని నిశ్చయించుకున్నాడు.

పెండ్లం...పెండ్లి. ఓ సారి అయిన వాడికి మళ్ళీ పెళ్ళేమిటి బొమ్మల పెండ్లా! ఉహుం...

కాశ్మీరి గతేం కాను. అబ్బే! తను మోసం చేయలేడు. ఒక రోజు...ఆ రోజు...ఆమె, తనూ కలుసుకున్నారు—అక్కడ. నిజంగా అద్భుతం, ఆ సమయం అతనికి మరపురాదు. అప్పుడు...ఆ పెనవులో చింతలేకపోయాడు. ఉద్రేకంతో కళ్ళంతా వేడెక్కిపోయి, బలి వేస్తున్నట్లు కొంచెంగా వణకతోంది.

ఆమె అంది:— "ఇవ్వాళ మేం వెళతాం" ఆమె కండ్లలా చూచాయో, ఆమె గొంతు ఎలా పలికిందో అతనికే తెలుసు. అవ్వాళే తండ్రి పంపిన డబ్బు కూడా అందింది.

అవ్వాళ వెళ్ళిపోతున్నారు. ఇంటిదగ్గర ఉండలేక రైలు దగ్గరకు పరుగెత్తాడు. ముసలి తల్లి, తమ్ముడు వచ్చారు, ఆమె రైలెక్కబోతున్నారు. వేదనాపూరితనయనాలతో ఆమె తన్ను చూచింది. తన హృదయాన్ని కలచింది. నిజంగా మరి. ఆమె వెళ్ళిపోతున్నది. తను వివాహం చేసుకుంటాడని నమ్మింది నమ్మించి గొంతు కోశాడు. ఆమె జీవితం ధ్వంసం చేశాడు.

వెళ్ళిపోతున్నది. మళ్ళీ...

అంతే! కదిలే రైలెక్కి ఎగిరి గంతాడు.

* * *

సుఖదుఃఖాల సమ్మేళనంతో కొంత కాలం జీవితం గడిపాడు, ఆ అమ్మాయిని పెండ్లి చేసుకుంటానని ఆ ముసలిదానిముందు

(62-వ పేజీ చూడండి)

# పెదదారి

(37-వ పేజీ తరువాయి)

ప్రయాణం చేశాడు. వాళ్ళ కర్మరీత్యా చేసుకోవడానికి సిద్ధపడాడు. ఆ ముసలిది అంగుళ్ల అతన్ని యింటికి రానిచ్చింది. అయినా వీరి వ్యవహారాలు రహస్యంగా జరుగుతూ ఉండేవి.

ఉన్న డబ్బు అయిపోయి ఊరిమీద బయలుదేరాడు పైగా కాశ్మీరి ఏదో పొట్ట కూటిలు కావాలంటికూడాను. ఈ ఉద్యోగ ప్రయత్నాలు చాలా చేశాడు. కాని ఫలించలేదు.

ఏం చేయటం? కడుపు అంది చేనున్నానవి; జేబు అంది డబ్బు లేనవి; కాళ్ళు నూనల్లు కాదన్నాయి. మిత్రులు మొగం కనుపించకున్నారు. అప్పులు అగుపించకున్నారు.

కాలం కాకతీరి, కడుపుకాక ఎక్కువైంది.

భగవంతుడు యీ వేళ జానెడు పొట్ట ఎందుకు పెట్టాలి.

"ఏయ్!...కూలీ!"

"సార్!"

* * *

నిద్రపట్టక అటు పక్కనుంచి ఇటు పొర్లాడు. తగ్గించి ఉంచిన బెడ్ లైట్ క్రింద క్రీనీడలు కదులుతున్నాయి.

ఆ తరువాత ఏదో ఉద్యోగం సంపాదించకపోలేదు.

ఏమయితేనేం? ఇన్ని రోజుల సేవ కాల్చేస్తారా! అది కాస్త తీసి పారవేసే ఉంటాడు. అసలు వద్దనుకుంటూనే యీ ఊళ్ళు వచ్చాడు. అదే బుద్ధి తక్కువైంది. మళ్ళీ కాలు వెనక్కి లేకపోతున్నాడు. ఈ బంధుత్వాలు ఈ ప్రేమలు, ఈ హింస—తను భరించలేడు.

అవహరించుడు ఈ విధంగా తెల్లవారింది.

కుళాయిదగ్గర స్నానానికి బయలుదేరాడు కానీ కమల అక్కడే వుంది. తలంటి నీళ్లు పోసుకుందేమో నంకిలజుట్టు వీపంతా అమావాస నిశిలా అంతంలేనట్టు అలుముకుంది. వయస్సువల్ల నంకలుతీరిన శరీరం పొంకంగా నవనవలాడుతూంది. ఒక్క మాటలో, పండిన బంగినపల్లి మామిడిపండులా ఉంది.

సత్యం అన్నాడు. "నేను స్నానం చేయాలనుకుంటున్నాను..." ఆమె మాట్లాడలేదు. పానీ కదల్లేదు.

"వినపట్టం లేదేమో!..."

"వినపడకేం? శుభ్రంగా వినపిస్తోంది. అనకోవటమేగా—అనుకోండి"

అబ్బ! మహా కోంటెది:—'అమ్మా, నన్ను కొత్త స్నానం చేయనిస్తారా?

"ఇస్తాం, దానికేం. మీరు గోదాలమీదికి పోయినప్పుడు గోజా స్నానం చేసివారా—అం?. ఛ్ఛ! చేశారూ! ఏదో!!..."

వెళ్ళిం.

కాని చెప్పు పెట్టి కొట్టినట్లుగా లేదుమరి!

* * *

"సత్యం! నీకో మాట చెప్పాలనే యీ నిర్జనప్రదేశానికి తీసుకొచ్చాను. ఒంటరిగా మనం మాట్లాడుకోవటం యిది ఆఖరుసారి కావచ్చు..." నిర్మలంగా ప్రవహిస్తున్న గోదావరికేసి చూస్తూ తండ్రి కలుగుతున్నాడు. ఇసుకలో పిచ్చిగీతలు గీస్తూ తలవంచుకుని కూర్చున్నాడు కొడుకు. ఇంత సేపివాడు కూడా తండ్రిముందు పిలి అయ్యాడు. తనకు తెలుసు—తండ్రి ఎంత లోకువయిచ్చినా, స్వాతంత్ర్యమిచ్చినా, ఎంత గంభీరుడో, తెలుసు. తండ్రి అంటే ఉన్న భయం ఇంకా పోలేదు, పోదుకూడాను. ఒకసారి ఏదో తప్పు చేసినందుకు చండప్రచండమార్తాండుడై, ఆదర బాదేశాడు. ఇంటికి రానివ్వలేదు. యాదుగో జాలు ఊళ్ళో తిరగాల్సి వచ్చింది. అమ్మ విపరీతంగా పోరు పెట్టబట్టి కడకు రానిచ్చాడు, తను ఫస్టులో ఇంటరు ప్యాసవుతే, ఊరంతా గొప్పగా చాటించివేశాడు. రెండూ ఆయనలో విపరీతమే. ఇప్పుడాయన ఏమన్నా తను వినవలసిందే చెప్పిచెప్పే సామర్థ్యం అతనికి లేదు. ఆ విషయం అతనికి తెలుసు. గాలి వెలుతురు రాని ఒక్క పెట్టెలో బంధించినట్టుగా అల్లాడిపోతున్నాడు. ఇలా ఏకాంతంగా తండ్రిముందు ఎగరాగా ఉండాల్సివసుందని అతను ఊహించలేదు. ఈ క్షణాలు యుగాలు.

"వెళ్ళిపోతున్నావటగా! మీ అమ్మ చెప్పింది' అన్నాడు తండ్రి. అతను 'అవును' అనలేకపోయాడు. 'కాదు' అనలేకపోయాడు.

"మంచిది వెళ్ళు కాని మళ్లీ తిరిగిరావనుకుంటాను అవునుకదూ!..." తండ్రి సూటిగా కళ్లల్లోకి చూచాడు, తను తల దించాడు.

"అందరూ నువ్వేమైనావో అని అదుర్దా పడ్డారు, చాలామంది నువ్వు చచ్చిపోయి ఉంటావన్నారు. మేమూ అంతే అనుకున్నాము. మధ్య పేపర్లలో 'ఎవరో అనామకుడైన యువకుని మరణం' అంటూ పడింది. మరో పేపర్లో ఇలాంటిదే ఇంకొకటి పడింది. ఇంకో పడ్డాయి. చాలామంది చూచినవాళ్ళకు మతిభ్రమణ మొచ్చి, పిచ్చిగా తిరిగి ఎక్కడో చచ్చిపోతారన్నారు, కాని అలా కాదు కదూ!..."

బాణాల్లా ఉన్నాయి తండ్రిమాటలు.

"అలా కానీ నీకరించి అంతే తెలుసురా! 'పోనీలే, పాపం, తిరిగించ్చాడు'—అనుకున్నారంతాను. నీ కోర్కెరుకుంటిరి, నిజాంబాయి ప్రణయవిహారం నాకు మీ అమ్మకు మాత్రమే తెలుసు. నీ ఉత్తరం అందిన తరువాత 'మావాడు ఉత్తరం వ్రాశాడు. బ్రతికేవున్నాడు. త్వరలో రాబోతున్నాడు' అని మేం ఎవ్వరికీ చెప్పలేదు. ఎందుకూ చెప్పుకోవడం? కాని ఆ విషయం వాళ్లు కొన్నాళ్లకు పసిగట్టవచ్చునుకో. అయినా అంత వ్యవధి, అవకాశం ఉన్నప్పుడుగా!—"

దూరాన కలువలు ఆ సైకతంలో పేకాట ముజా చేస్తున్నారు.

ఆయుర్వేదౌషధములు.
శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
చింతలూరు.
ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజన్సీలు కలవు.
హైదరాబాదు బ్రాంచి ... బ్యాంకి బిల్డింగ్స్
సికింద్రాబాదు బ్రాంచి: 7-2-148 హమ్మాంగంజి పాత పోలీసుస్టేషను ఎదుట

అటు కూలి విద్యార్థులు పుస్తకాలతో వస్త్రీపడుతున్నారు.

వచ్చే, పోయే వాళ్ల నడకలతో నలిగి ఇసుక పరపర మంటూంది.

చిరు కెరటాలను కౌగలించుకుంటున్నాయి, అరుణకిరణాలు.

గడలతో పీడితో దరిజేరుతున్నాయి పడవలు.

వల్లెలు చేపల వలలు లాగుతున్నారు. వేసిన పెద్ద వలలు దరిచేరుస్తూ అటో నావ, ఇటో నావ సుడి తిరుగుతున్నాయి.

ఘనంవరకు గోదావరిలో తడికెలా పాతి మధ్యమధ్య బుటలు పెట్టారు. చేపలు యీ తడికెలోంచి దారిలేక పోయి పోయి, బుట్టల్లోంచి పోబోతాయి. కాని యిరుక్కుపోతాయి.

ఎత్తైన రాళ్లమీద కూర్చుని గాలాలతోను, దారానికి కట్టిన చాలా గాలాల నడిగోదావరిలోకి అల్లంత దూరంగా విసరటంతోను మత్స్యత్రం ముత్యాల్లాగా విరుస్తున్నారు.

ఎండిన యిసుకలోని బట్టలు దులుపుకొని చాకళ్లు మూటలు కట్టుకుంటున్నారు.

లాంచీలవద్ద సంభారాల ఎగుమతీ, దిగుమతి లేదు.

"సరే, వెళ్లరా!" అన్నాడు తండ్రి. ఉలిక్కిపడ్డాడు సత్యం.

"వెళ్ళు. చదువుంది. బలముంది. రెక్కలిప్పించాను. నా కర్తవ్యం నలుగురిలో 'శభాష్' అనేంత దీర్చుకున్నాను. కొన్నాళ్ళ జీవితంలో కొంత నీకు ఖర్చు పెట్టాను. అవునురా, జీవితమే కొంతమరి పైన. పైన దాచి, పస్తులుండి చదివించాను. నేను సంపాదించింది కూడా నన్ను సరిగా తిననివ్వలేదు. బహుశా యిన్ని అప్పులకు లోనయ్యేవాడిని కాననా! మీ యమ్మలో 'నాకు నచ్చింది చేస్తా' 'నా యిష్టం' అన్నావు. అలా నేను అనుకుంటే యింత వాడవు కావు. అలా అని నిన్ను బానిస సంకెళ్ళలో యిరికించను.

'ఏమిటీ యీ సంఘం' మన్నావు. యౌవనోద్రేకంలో, నీకు కనిపించదు. అక్కర్లేదు. కాని నాక్కావాలి. ఇంకా నాకు కొందరు పిల్ల లున్నారుగా. వాళ్ళకు పెండ్లిండ్లు, పేరంటాలు—నీకూ కావాలి, కాని యిప్పుడు కాదు. నీవు ఆ కాళ్ళరు సుందరితో నలుగురు పిల్లల్ని కన్నప్పుడు. 'పుత్రోత్సాహం', అనుకోకు. జీవితమంటే పిల్లల్ని కనటమే. 'ఛీ! వెధవపిల్లలు'—అని ఎవడన్నా అన్నాడో వాడు బుద్ధిలేని వెధవ. వాళ్ళులేని జీవితం పాడి. మన తుణి కోద్రేకాల తాత్పర్యం అదే. అసలు భార్యాభర్తల బంధం అదే. స్త్రీ భర్తతో ఎందుకుంటుందో తెలుసా? మాతృత్వం కోరి. ఇంకా అంత మెట్టుకు నువ్వు చేరుకోలేదు. ఇహ ఆపైన ఏం చెప్పినా నీ కర్థం కాదు. కాని అక్కడా సంఘముంది.

"ఒక్కడవేనవే ఆశ్చర్యపోయాం, నమేతంగా రాలేదేమని. ఏడించమన్నావు గాని, నే నిప్పుడున్న స్థానంలోంచి ఆ పని చేయలేను. సలహామాత్రం యిస్తున్నాను. కొత్త ముందుముందుకలు ఆలోచించుకో! 'ఆఁ' అనగానే నమ్మి, తన శరీరాన్ని నీ కర్పితం చేసిన ఆ అడది ఎలాంటిదో, ఆమె పూర్వపరాలేమిటో, ఇత్యాదులు కొన్ని ఉంటాయి. అవి విచారించి ఓ నిర్ణయానికి రా. నా సలహా ఏమిటంటే నీ కిష్టమయితే, ఓ గుళ్ళో పెళ్ళో దండ వేసేయి."

చాలాసేపు మౌనంగా గడచిపోయింది. నిజంగా సత్యానికి ఆమెనిమయాలేం తెలీవు. తండ్రి వేదాంతం తన కెక్కడా అంతు చిక్కడంలేదు.

"సంఘంలో మార్పు రావటం చాలా అవసరంరా! తొందరగా మారిపోతే చాలా మంచిది. నా ఆడపిల్లలకు తొందరగా పెళ్ళిళ్ళయినా చేయగలుగుతాను. వెధవది యీ కులాల, మతాలవల్ల నలిగిపోతున్నారనుకో. మీలాంటివాళ్ళు సంఘోద్ధరణ చేయటం ఉత్తమమే. నాయకులు నాయకులుగా ఆహ్వానిస్తారు, ఆశీర్వదిస్తారు—కాని గృహస్థులుగా కాదనుకో. కాని మీలాంటి వాళ్లు చేసిన మార్పు నాకేమి కనపడలేదు. హోటళ్లపాలై దూరంగా ఉండిపోతున్నారు. ఉపన్యాసాలు దంచేయవచ్చుగాని, నిజానికి ఒరిగిందేమీ కనపట్టంలేదు. ప్రభుత్వమే, ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా, పురాతన రాజుల పరిపాలనలా వర్ణసముదాయ శక్తి కొలది చేస్తునే ఉంది. సీటుపంపిణీనుండి యీ విషయం స్పష్టంగా కనపటంలేదూ? కాగా పోగా జరిగిందేమిటంటే, కులకలహాలు జాగ్రత్తగా ప్రబలుతున్నాయి.

"ఓ గమ్మత్తు విషయం చెప్పేదా? ఈ హరిజనులలో మాదిగ, మాల రెండు తెగలున్నాయి. వాళ్ళ కుండ నీళ్ళు ముట్టుకుంటే, ఆ కుండ బ్రద్దలు కొడతారు. అంత వ్యత్యాసం వాళ్ళు పాటిస్తారు. ఆనాడు క్రైస్తవమతానికి, యీ నాటి వెనుకబడిన జాతుల్లా, ప్రాముఖ్యముండేది. వాళ్ళా నీళ్ళు హరీ! అంటూ త్రాగినా, క్రైస్తవులయినా. ఆ వ్యత్యాసం అలా పాటిస్తూనే, 'చర్చి' కూడా వాళ్ళకు వేర్వేరుగా ఉండేది. ఇంకా అంతే.

"కాబట్టి ఎంతో మార్పురావాలి. ఇది చాలా చాలా అవసరం. అనాదినుండి వేళ్లు పాతుకుపోయింది. చాలా కృషి జరగాలి. గొడ్డలి పెట్టులా, యీ హద్దుల్ని ప్రభుత్వం బద్దలుకొట్టాలి. వ్యక్తిగత కృషి కాదు, మహా విప్లవం రావాలి. బలాత్కారం కావాలి..." ఉద్రేకంతో అతడు గుప్పిటిలోని యిసుకను పిండుతున్నాడు. "సంఘం మారాలిరా! ఆ ప్రగతి నాహ్వానిస్తూ, అలా దీవిస్తున్నాను. కాని అంతవరకు నేనో సంఘజీవిని. సంఘం తప్పనిసరి నాకు. కాబట్టి వెళ్ళు. వెళ్ళుగాని తిరిగిరాకుండా వెళ్ళు. తండ్రిగా, ఓ సంఘ సభ్యునిగా నిన్న ధిక్షేపిస్తున్నాను... శాసిస్తున్నాను. తిరిగి నాయింట్లో నీకాలు పడరాదు. సంఘ దృష్టిలో కుళ్ళిన పండువి.

"వెళ్ళు...యివ్వాళే వెళ్ళు..." ఇసుకలో యిసుకపోసి, క్రిందపడ్డ ఉత్తరీయం చేత్తో పుచ్చుకుని దులిపి మీదవేసుకొని, తలవంచుకుని, తిరిగిమాడకుండా వెళ్ళాడు తండ్రి.

* * *

నిద్రపోక, కథకోసం కలవరించే తమ్ముడికి కథ చెబుతోంది కమల. ఎడముఖం పెడముఖం పెట్టుకొని తల్లి - కొడుకులు అరుగుమీద కూర్చున్నారు. ఏదో పట్టరాని ఆవేదన ఆమె హృదయంలో బడబాగ్నిలా రగులుకున్నట్లు కనుపిస్తున్నది.

కమల కథ:—"సరే, ఆ రాజుగారి పెద్ద కుమారుడు తలిదండ్రుల మాటలు త్రోసిపుచ్చి మళ్ళీ దేశాలమీదికి బయలుదేరబోయాడు."

"ఎందుకక్కా!..."

"అదా రాజకుమారికే తెలియదు."

"వెళ్ళాడా, మరి."

"వెళ్ళబోయాడు, మరి ఆ రాకుమారుడెలాంటివాడురా?"

"చెడ్డవాడు, కదక్కా!..."

"అవునురా. నువ్వే తండ్రివైతే ఏం చేస్తావురా బాబూ!"

"ఏం చేస్తానూ అంటే...మరి...తంతాను..."

సర్రున లేచాడు సత్యం:—'తేల్చుకుంటాను.'

"ఆగు" గద్దించింది తల్లి. "తెల్లవారి వెళ్ళేవాడివి. ఎవరి గురించి నువ్వేమీ తేల్చుకోనక్కరలేదు. అంతా యిలానే చెప్పుకుంటారు. కాని వాళ్ళ ముఖంమీద అనలేరు. ఈ అమ్మాయి కథగా చెబుతోంది. మేం రేపటినుండి వినాలి. భరించుకోవాలి. మాకివి తప్పవులేరా!..."

"మన గురించి వీళ్ళకెందుకూ—అని."

"అందరి గురించి అందరికీ కావాలి. కథలెలా పుడతాయి. నవ్వుకోటానికి ఏదో, ఎవరిదో ఉండాలిగా."


"నన్నంటే నేను పడను తెలుసా?..."

"కాని వాళ్ళా అంతేనని తెలుసుకో! ఉన్నవారు కాకపోయినా ఉన్నతి కలవారు. కలిమి గలవారు కాకపోయినా చెలిమి కలవారు."

కమల కథ:—"ఆ అమ్మాయి తండ్రి మంచివాడు. అయితే ఆ అమ్మాయిని ఆ రాకుమారుడేదో అనేశాడు. తండ్రి విన్నాడు. అంతే. చితకా, మతకా...ఏం చెప్పాలి.. కొట్టి.. కొట్టి..."

"హాయ్!!...మంచిపని చేశాడు..."

# ఆంధ్రపత్రిక గళ్ళనుడికట్టు 21



## ఆధారాలు

### అడ్డం

1 కడియం ఒక పెద్దనగరం
3 కళ్ళల వెనక్కి చూస్తే పెద్దదనిపిస్తుంది.
5 ఇది కలదని కోసం, కల్ల కోసం ఒకసారి
6 సీతమ్మ సౌర
8. పేరు పెడితే పోషంచేసినట్లే
10. ఇంగ్లీషులో పెందటేది.
11. మాతను పూజించిన పిదప ఇతని పూజ విధాయకం.
13. చివరన గల బాలిక
15. కష్టాలు పడటాలు.
16 ఇది తప్పితే నూలుగడొచ్చు.
18 వల నిజవ
20 శ్రీ కృష్ణ జన్మస్థానం
22 ఎవరూ పనితనంలో అందంగా ఉంటేది
23 తల్లో పూలు ముడువు అంటే మొదటి రిత్త ప్రత్యయాలు వస్తాయి.

### నిలువు

1. పిలక చిక్కుపడి పుల్లావు అయింది.
2 పంచమీ విధ కీలో నగ పడుతుంది.
3 లవంగములో కొత్త తీసుకోండి
4 తామర పువ్వు.
5 ముగులు పెట్టేముందు ముగ్గులు చల్లేది.
7. శ్లేకం దూకితే బారపాట్లు అవుతాయి.
9. కాలిచుండలా ధ్వనించు నది
10. ఒకోకొక ఫలము చేత.
12. గంతటంతల్ల ఒక్క విరిగిపడచ్చు.
14 ఇక్కడ తిన్నగా పడుతుంది.
15. సమూహము రాసుకు పేడి
17 వికృతమైన రాక్షసి.
18 అడులేని కాలయముడు
19 తల్లకిందులైన రూపాయి.
21 గదసంగంలో చాలుగోకంతు.

## 20-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 అం | ద | 2 రు | ■ | 3 అ | ర | 4 క | ■ |
| ■ | ది | ■ | చి | ■ | మ్ము | ■ | వ | ■ |
| 5 లో | య | ■ | ■ | ■ | ■ | ■ | 6 టు | 7 అ |
| పా | ■ | 8 పూ | 9 చి | ■ | 10 పో | రు | ■ | పా |
| ము | ■ | ■ | రు | ■ | గా | ■ | ■ | ర్థ |
| 11 ద్ర | 12 ని | ■ | 13 త | 14 మా | లం | ■ | 15 సా | ము |
| ■ | 16 సి | 17 ర | ■ | గా | ■ | 18 బా | కీ | ■ |
| 19 రు | ■ | 20 వి | నా | య | కు | డు | ■ | 21 స |
| 22 తా | ర | క | ■ | ■ | ■ | 23 గ | మ్మ | త్తు |

## పెడదారి

"ఇహ పడుకో..."

"తరువాత ఏం జరిగింది నరే?..."

"తరువాతనా!...తర్వాత...అంత వరకే జరిగింది. తరువాత యింకా జరగాలి. జరిగిం తరువాత చెబుతాలే!......"

* * *

ఆ తరువాత కథ కావాలి కదూ మీకు. తపైన కథ కముల చెప్పడు. నేను చెబు తాను:

పెద్దవాటు పిల్లలకు పాఠాలు చెప్పి, ఆ ఉంతులుగారు:—"కమలా! త్వరగా అన్నం పెట్టు. బడి టైం అయిపోయింది హెడ్ మాస్టరు మంచివాడు కాడు తెలుసా?..." అన్నారు.

"ఏది తెలుసుకునేదికి ఇంతకు మీరు బడి కేనా వెళ్ళేది లేక దేశాల మీదికా?..."

"ఃట్ లచ్చా!"

"మాడండి! భగవానుని లీలలు రోజూ వింటూంటాం. కాని వింటూన్న కొలది అందంగా ఉంటాయి. నాకు మీరు భగవా—"

"అఁ..."

"అన్నీ వదలండి. పిల్లాడు చూస్తు న్నాడు"

"ఏంకి మూసేకి?"

"మీరుం కొంగులోడి."

అన్నం పెట్టి ఎదురుగా కూర్చున్న భార్యతో అంటున్నాడు: "చూడు. నీ వాలకం అన్నీడు చూచి సంసారం చేస్తా ననుకోలేదు"

"ఓహో! ఔరా! ఏమూకథ..."

"ఏడిచావ్!..."

"వినుండి. తెలిక మునుతాను—మరి నేనే మనుకొని ఉండాలి."

"ఇదిగో. మళ్ళీ ఆమాట అంటే నిజంగా దేశాలమీదికి మళ్ళీ పోతాను తెలుసా?..."

"తెలుసు... తెలుసు...పొండి! మళ్ళీ వెదికిస్తారు. మీ రెక్కడ కలతారు నా సామి. మహా అయితే అలా ఓ కొరు వెళ్ళి రాగలరు!..."

"కోపం తెప్పించావంటే నిజంగా—"

"ఆగండి. పిల్లాడు వింటున్నాడు..."

"ఏం వింటే?.."

తండ్రి కథలు వింటే, పోలికలు రావచ్చుగా!..." ★

## మునగచెట్టు

(27-వ పేజీ తరువాయి)

మునగచెట్టంటే? ఒక్క వేటు. ధైర్యమే ఉండాలి.

పొరుగింటి మునగచెట్టు లేదు. రాజయ్య కళ్ళు నలుముకున్నాడు. చూసేసు.

మొగాట ఆశ్చర్యం. ఆనక పరమానందం కలిగేయి

"మనదవట్టు మునగచెట్టు కూలిందహేవ్" అంటూ ఇంట్లోకి పరిగెత్తిపోయి గుమ్మంలో జర్రున జారిపడ్డాడు.

"అయ్యో! నా మగడో" నంటూ భార్య తమ్మ ఇంట్లోనుంచి వస్తూ గుండె బాదు కుంది.

రాజయ్యకి దెబ్బమాను బాధ కొలు ద్భూడించేదు. "పెరికిందేమోలే..." నవి లేచేదు...మునగచెట్టు పడుకొందన్న సంతో షంలో అతగాడి కది అంతగా బాధించ లేదు.

అయితే గాలివాన తగ్గి, కొత్త తూరుపు దిక్కున వెలుతురు విరిగేసరికి, కనకమ్మ యింట గాలివాన చెలరేగింది

"నీ పుణ్యమే నంటే", "నీ పాపిష్టి కళ్ళ...నిక్షేపంలాంటి మునగ చెట్టుని పొట్టన పెట్టుకున్నా"యని పొటికలు విరుచుకుని, గుండెలు బాదుకునీ యింటిల్లిపాదీ పోట్లాడు కున్నారు.

ఎన్నాళ్ళు పోట్లాడుకుంటారు?

మునగచెట్టు మరి బ్రతకదు.

తిట్టిపోయీ తిట్టిపోయీ పిల్లి తిర్పింది అన్నట్లు—గాలివాన కథ ముగించింది.

మునగచెట్టు పడిపోయినందుకు, నూకమ్మ సంగతి అటుంచి, రాజయ్య, పార్వతీసం తులతో పాటు యింకెవరైనా సంతసించిన వాళ్ళుంటే అది కనకమ్మ మాత్రమే! ★

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd, by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad